ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 262 | హైదరాబాద్ మంగళవారం 24-12 - 2024 పేజీలు : 4 | వెల రూ.6/-



## మరోసారి ఉదారత చాటుకున్న మంత్రి నారా లోకేశ్..

అమరావతి: ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. ఆర్థికంగా ఉన్న వారికి సాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో తన దృష్టికి వస్తున్న సమస్యలపై త్వరిత గతిన స్పందిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. విద్యార్థుల సమస్యలపై లోకేష్ స్పందిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# పల్లె పనులపై పవన్ నజర్

## -రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్..

క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న పవన్ కల్యాణ్
కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన
గొడవర్రు గ్రామంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పరిశీలన

కంకిపాడు : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు.



## హింసాత్మక ఘటన బాధితులను కలవనున్న రాహుల్ గాంధీ

హింసాత్మక ఘటన బాధితులను కలవనున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఈరోజు (23 డిసెంబర్ 2024) మహారాష్ట్రలో పర్యటించనున్నారు.



## 71 వేల మంది యువతకు
# జాబ్ లెటర్‌లు ఇచ్చిన ప్రధాని

ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 71 వేల మంది యువతకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అపాయింట్‌మెంట్ లెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రసంగిస్తూ, యువత ఉద్యోగాలు పొందేందుకు ప్రధాని మోదీ విజయ మంత్రాన్ని సూచించారు.



## ఐదు అంతస్తుల వరకు అనుమతులు అవసరం లేదు... ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు: మంత్రి నారాయణ

ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయన్న నారాయణ
వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ
ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి

పట్టణ ప్రాంతాల్లో ఐదు అంతస్తుల వరకు భవన నిర్మాణాలకు ప్రత్యేక అనుమతులు అవసరం లేదని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయని చెప్పారు.

## పేర్ని నానిని వదిలే ప్రసక్తే లేదు: కొల్లు రవీంద్ర

నీతులు వల్లించే పేర్ని నాని ఎక్కడున్నారన్న కొల్లు రవీంద్ర
పేదల బియ్యం కొట్టేసిన వారిని పందికొక్కులా చూడాలని వ్యాఖ్య
వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో పేర్ని నాని ఉన్నారని ఎద్దేవా
వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ లో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మరోసారి ఉదారత చాటుకున్న మంత్రి నారా లోకేశ్..

అమరావతి: ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. ఆర్థికంగా ఉన్న వారికి సాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో తన దృష్టికి వస్తున్న సమస్యలపై త్వరిత గతిన స్పందిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. విద్యార్థుల సమస్యలపై లోకేష్ స్పందిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ విద్యార్థికి తాను అండగా ఉన్నానంటూ నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థిని మెదడు సంబంధిత సమస్యతో తీవ్రంగా బాధపడుతుంది.

అయితే విద్యార్థిని సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి నారా లోకేష్ స్పందించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి లోకేష్ చేసిన సాయంపై విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.



శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష అనే విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుగ్గా ఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక ట్విట్టర్(ఎక్స్) ద్వారా మంత్రి నారా లోకేష్‌కు అనూష సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు విజ్ఞప్తి చేశారు.

వెంటనే స్పందించిన లోకేష్.. తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. "ధన్యవాదాలు లోకేష్ అన్న అంటూ నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పోస్ట్‌లు పెట్టారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల మంత్రి లోకేష్ చూపిస్తున్న ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేం అంటూ ట్విట్టర్(ఎక్స్) పోస్ట్‌లు పెట్టారు.

## రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్..

**క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న పవన్ కల్యాణ్**

**కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన**

**గొడవర్రు గ్రామంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పరిశీలన**

కంకిపాడు : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు. ఇక్కడ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గామం మీదుగా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అంతేకాదు, ఈ బీటీ రోడ్డు మూడు లేయర్ల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అడుగు మేర రోడ్డును తవ్వి తీసిన శాంపిల్స్ ను పరీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఐదు అంతస్తుల వరకు అనుమతులు అవసరం లేదు... ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు: మంత్రి నారాయణ

ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయన్న నారాయణ

వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ

ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి

పట్టణ ప్రాంతాల్లో ఐదు అంతస్తుల వరకు భవన నిర్మాణాలకు ప్రత్యేక అనుమతులు అవసరం లేదని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయని చెప్పారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి అనుమతులు పొందవచ్చని తెలిపారు. ఇతర శాఖల అనుమతులు అవసరం లేదని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని పట్టణాల్లో రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, వరదనీరు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాత పన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించారని నారాయణ ఆరోపించారు. ప్రస్తుతం పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పారు. వైజాగ్ లో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక విధానంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.

## పేర్ని నానిని వదిలే ప్రసక్తే లేదు: కొల్లు రవీంద్ర

నీతులు వల్లించే పేర్ని నాని ఎక్కడున్నారన్న కొల్లు రవీంద్ర

పేదల బియ్యం కొట్టేసిన వారిని పందికొక్కులా చూడాలని వ్యాఖ్య

వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో పేర్ని నాని ఉన్నారని ఎద్దేవా

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ లో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్ని నానికి సహకరిస్తున్నారంటూ ఆరోపణలు ఉన్న అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. దీనిపై విచారణ జరుపుతామని... అధికారుల పాత్ర ఉందని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పదేపదే నీతులు వల్లించే పేర్ని నాని ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు.

పేదల బియ్యం కొట్టేసిన పేర్ని నానిని పందికొక్కులా చూడాలని అన్నారు. తప్పుడు పనులు చేసి డబ్బులు కడితే పేర్ని నాని దొర అవుతాడా? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫారసు చేస్తానని చెప్పారు. కక్ష సాధింపులకు పాల్పడాల్సిన అవసరం తమకు లేదని... కక్ష సాధింపు చేస్తే స్కాంలో ఉన్న పేర్ని నాని కుటుంబం మొత్తాన్ని జైలుకు పంపేవాళ్లమని అన్నారు. దారి మళ్లిన బియ్యంపై వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో నాని ఉన్నారని చెప్పారు. తప్పు




చేయనప్పుడు దొంగలా తప్పించుకుని తిరగడం ఎందుకని ఎద్దేవా చేశారు.

## 71 వేల మంది యువతకు జాబ్ లెటర్‌లు ఇచ్చిన ప్రధాని

ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 71 వేల మంది యువతకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అపాయింట్‌మెంట్ లెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రసంగిస్తూ, యువత ఉద్యోగాలు పొందేందుకు ప్రధాని మోదీ విజయ మంత్రాన్ని సూచించారు.

ప్రధాని నరేంద్ర మోదీ (%ఝతీవఅఎతీఝ ఎశీఎఱ%) సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. ప్రధాని మాట్లాడుతూ భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు.

# మైనార్టీల సంక్షేమానికి ఆద్యుడు చంద్రబాబు




**గజినీ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్**

**ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఏపీ సర్వనాశనం**

**చంద్రబాబుకు మైనార్టీలందరూ అండగా నిలవాలి**

**క్రిస్మస్ తేనేటి విందులో మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

విజయవాడ డిసెంబర్ 23 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లోని మైనార్టీల సంక్షేమానికి విప్లవాత్మక రీతిలో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసి మైనార్టీల సంక్షేమ ఆద్యుడిగా, మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి క్రైస్తవ పీఠాధిపతులు, పాస్టర్లు, ఫాదర్లు, క్రైస్తవులు తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. 2002 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ చర్చిల నిర్మాణానికి నిధులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రకటించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. అప్పట్లో హైదరాబాదులో మైనార్టీ వర్గానికి చెందిన సిక్కులకు కూడా గురుద్వారా నిర్మించిన ప్రభుత్వం టిడిపి దేనని అన్నారు. మైనార్టీ వర్గాలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు తదితర వారందరి సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేశామని అన్నారు. విదేశీ విద్య, నైపుణ్య అభివృద్ధి పథకాలను మైనార్టీల ఆర్థిక పురోభివృద్ధికి, విద్యోన్నతికి అమలు చేసి మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా చంద్రబాబు చేసిన కృషిని మంత్రి ఫరూక్ వివరించారు.

**గజినీకంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్**

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గజినీ మహమ్మద్ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగనేనని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కడపలో హజ్ భవనానికి రూ. 24 కోట్లు ఇచ్చి నిర్మాణం పూర్తి చేస్తే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా సొంత జిల్లాలో హజ్ భవనాన్ని ఐదేళ్లుగా జగన్ పట్టించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరిందని ధ్వజమెత్తారు. ఇది గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన కు నిదర్శనమని, సిగ్గుచేటని అన్నారు. టిడిపి ప్రభుత్వం 945 చర్చిల నిర్మాణానికి రూ. 70 కోట్లు ఖర్చు చేస్తే, గత ప్రభుత్వం కేవలం 84 చర్చలకు రూ.5 కోట్లు మాత్రం ఖర్చు చేసిందని అన్నారు. మౌజాన్లకు గౌరవ వేతనం ఇచ్చిన తరహాలోనే చర్చిల పాస్టర్లకు కూడా గౌరవ వేతనం ఇవ్వడం ప్రారంభించిన ఘనత చంద్రబాబు దేనిని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో షాదీ ముబారక్, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక లాంటి పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేయడం జరిగిందని గత ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. హజ్ యాత్రకు రాయితీపై ముస్లింలను ఏ విధంగా పంపడం జరిగిందో, అదే తరహాలో క్రైస్తవులను కూడా జెరూసలేముకు పంపిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనిని, గత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందో క్రైస్తవ సోదరులు ఆలోచించాలని అన్నారు.రూ. పది లక్షల కోట్లు అప్పులోకి రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో నెట్టారని, అప్పుకు వడ్డీ, అసలు కట్టేందుకు, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారని అన్నారు. తీవ్ర సంక్షేమంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు, రాష్ట్రం బాగుపడేందుకు, ప్రజలు బాగుపడేందుకు మాలో, మీలో కూడా మార్పు రావాలని, పనిచేసే వారికి అండగా నిలబడాలని, నూతన సంవత్సరంలో నూతన వరవడితో ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం రూ 4300 కోట్లతో బడ్జెట్లో కేటాయించడం జరిగిందని అన్నారు. మైనార్టీలందరూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, ఇదే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఫరుక్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 8700 మందికి పైగా పాస్టర్లకు టిడిపి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, త్వరలో నిలిచిపోయిన గౌరవ వేతనం చెల్లింపులను పునరుద్ధరించేందుకు బడ్జెట్లో పెట్టడం జరిగిందన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో సుభిక్ష పాలన, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, ప్రభుత్వానికి, సంక్షేమ పథకాల అమలుకు క్రైస్తవులందరూ జీసస్ ను ప్రార్థించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు.

## హింసాత్మక ఘటన బాధితులను కలవనున్న రాహుల్ గాంధీ



హింసాత్మక ఘటన బాధితులను
కలవనున్న రాహుల్ గాంధీ

కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఈరోజు (23 డిసెంబర్ 2024) మహారాష్ట్రలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన పర్భానీ జిల్లాలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలో బాధిత కుటుంబాలను కలవనున్నారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. రాహుల్ గాంధీ ఈ పర్యటన ద్వారా అక్కడి బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తావించనున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక ,



పాణ్యం,ప్రజా రిపబ్లిక్ న్యూస్ డిసెంబరు,23:

మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థి సి. పవన్ కుమార్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి మధుసూధన శెట్టి తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ పోటీలో ఎంపికైన క్రీడాకారుడు జనవరి 3 వ తేదీ నుండి 5వ తేదీ వరకు కర్నూల్ లో జరిగే 50వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్ జి యం విద్యాసంస్థల ఎండి శివరాం క్రీడాకారుని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి ముని శంకర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది క్రీడాకారున్ని అభినందించారు.



క్రీడాకారున్ని అభినందిస్తున్న ప్రిన్సిపల్, పిడి.

## అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి



**- ప్రజా సంఘాలు**

**బండి ఆత్మకూరులో కేంద్ర హెూం మంత్రి అమీషా చిత్రపటం దహనం**

బండి ఆత్మకూరు, డిసెంబర్ 23,( రిపబ్లిక్ న్యూస్):- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కేంద్ర క్యాబినెట్ నుంచి తొలగించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మాల మహానాడు, ఇతర ప్రజాసంఘాల నాయకులు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నీ కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షా పదవికి రాజీనామా చేయాలని, జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాగంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రత్నమయ్య, మండల నాయకుడు రాజు, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రుడు, దళిత మహిళ సేన రాష్ట్ర అధ్యక్షురాలు రోజక్క, మాల మహానాడు మండల నాయకులు వెంకటరమణ రాజులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఇలాంటి పోరాటం చేయకుండా బ్రిటిష్ వాళ్ళ కాళ్ళు మొక్కిన వారు అధికారంలో ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మహేష్, ఆనంద్, కడమల కాల్వ గ్రామ నాయకులు శ్యామ్, బండి ఆత్మకూరు శాఖ కార్యదర్శి పుల్లయ్య, నాయకులు సర్దార్ అలీ, చాంద్ బాషా, డివైఎఫ్ఐ నాయకులు శివ రాముడు, మీ సేవ నిర్వాహకుడు రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లాగిన్లో వచ్చిన అర్జీలను

# జాప్యం లేకుండా వెంటనే చూడాలి

**-రెవెన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీల పరిష్కార శాతం పెంచాలి**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



కర్నూలు, డిసెంబరు, 23( రిపబ్లిక్ న్యూస్)

::పిజిఆర్ఎస్ లాగిన్లో వచ్చిన అర్జీలను జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వెంటనే చూడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, ఎట్ టు వ్యూ ఉండకుండా చూడాలన్నారు. శాఖల వారీగా సర్వే శాఖలో 113, రెవెన్యూ లో 55, ఏపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లో 16, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో 2, కార్మిక శాఖలో 2, సివిల్ సప్లైస్, కొ-ఆపరేటివ్ అండ్ కొఆపరేటివ్ సొసైటీస్, బిసి, మైనారిటీ, ట్రైబల్ సంక్షేమం శాఖలో ఒక అర్జీ చొప్పున లాగిన్ లో చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అదే విధంగా ఆఫీసర్ల వారీగా మండల సర్వేయర్ కర్నూలు లాగిన్ లో 40, మండల సర్వేయర్ వెల్దుర్తి లాగిన్ లో 24, కృష్ణగిరి తహశీల్దార్ లాగిన్ లో 18, మండల సర్వేయర్ ఆలూరు లాగిన్ లో 15, సి.బెలగల్ తహశీల్దార్ లాగిన్ లో 12, వార్డు అమెనిటీస్ సెక్రటరీ, ఖండేరి-2 లాగిన్ లో 11, మండల సర్వేయర్ కృష్ణగిరి లాగిన్ లో 10, హలహర్వి తహశీల్దార్ లాగిన్ లో 9, తహశీల్దార్ హెూళగుంద లాగిన్ లో 6, మండల సర్వేయర్ పెద్ద కడుబూరు లాగిన్ లో 5, మండల సర్వేయర్ గోనెగండ్ల లాగిన్ లో 4, ఆదోని తహశీల్దార్ లాగిన్ లో 4, మండల సర్వేయర్ గూడూరు లాగిన్ లో 3, మండల సర్వేయర్ హలహర్వి లాగిన్ లో 3, తుగ్గలి తహశీల్దార్ లాగిన్ లో 3, డిప్యూటీ కమీషనర్, కార్మిక శాఖ లాగిన్ లో 2, డిస్ట్రిక్ట్ రిజిష్టర్, కర్నూలు లాగిన్ లో 2, మండల సర్వేయర్ మద్దికెర లాగిన్ లో 2, గూడూరు తహశీల్దార్ లాగిన్ లో 4 వ్యూ చెయ్యకుండా పెండింగ్ ఉన్నాయన్నారు.. ఎట్ టు వ్యూ అంశం మీద సిఎంఓ కార్యాలయం నుంచి సమీక్ష చేయడం జరుగుతుందన్నారు.

అదే విధంగా రీఓపెన్ అర్జీలు కర్నూలు ఆర్డీఓ లాగిన్ లో 7, పత్తికొండ ఆర్డీఓ లాగిన్ లో 5, ఆదోని ఆర్డీఓ లాగిన్ లో 4, ఈఓ పంచాయతీ రాజ్ లో 3, డిఐజి కర్నూలు వద్ద 3 పెండింగ్ ఉన్నాయని, వాటికి సరైన హియరింగ్ చేసి క్లియర్ చేయాలన్నారు.

రెవెన్యూ సదస్సులకు సంబంధించి పరిష్కార శాతంలో పురోగతి సాధించాలన్నారు. ఆదోనిలో 2, కర్నూలులో 54, పత్తికొండలో 11 మాత్రమే పరిష్కరించారని, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వాటిలో చేయగలిగేవి వెంటనే చేయాలని, పరిష్కారానికి సమయం పట్టే అర్జీలను ప్రణాళిక తయారు చేసి వాటిని త్వరితగతిన పరిష్కారం చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే సుమారు 5వేల అర్జీల వరకు వచ్చాయని అన్నింటినీ ఒకేసారి చేయడం వల్ల అర్జీల పరిష్కారంలో నాణ్యత లోపించే అవకాశం ఉంటుందని, అలాకాకుండా చిన్న చిన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

ప్రైమరీ అగ్రికల్చర్ కొ-ఆపరేటివ్ సొసైటీ సభ్యుల వివరాలను సచివాలయ సిబ్బంది పరిశీలించి వారి ఈ-కెవైసి డేటాను వెరిఫై చేసి పరిశీలించాలన్నారు. పంచాయతీకి ఆస్తులు (ఎ, బి, సి రిజిష్టర్ల)లో ఉన్న వాటిని పంచాయతీ సెక్రటరీ, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ద్వారా క్యాప్చర్ చేయించాలని తహశీల్దార్లు, ఎంపిడిఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా హౌస్ టు హౌస్ ద్వారా అందర్నీ మ్యాప్ చేయడంతో పాటు ల్యాండ్ కు మిస్ కాకుండా వాటిని కూడా మ్యాప్ చేయాలని విఆర్ఓలు, సచివాలయ సిబ్బందితో మ్యాప్ చేయించాలన్నారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించుకొని అందరూ సర్వేలో అందరూ మ్యాప్ అయ్యేలా చూడాలన్నారు.

**కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు**

గత వారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల కోసం కూర్చోవడానికి కుర్చీలు, త్రాగడానికి త్రాగు నీరు ఏర్పాటు చేశారు. అదే విధంగా అర్జీదారులు తీసుకొచ్చే అర్జీలను సరైన ఆప్షన్ లో నమోదు చేయడానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్సిసి, తహసీల్దార్ రామాంజనమ్మ ను నియమించారు. తద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు అర్జీలను నమోదు చేయడంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకున్నారు.

సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం: డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి



## చట్టాలు వైద్యులకు వ్యతిరేకం కాదు: ప్రముఖ న్యాయవాది చల్లా అజయ్ కుమార్

నంద్యాల డిసెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్) :

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఆదివారం రాత్రి స్థానిక మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో "సైబర్ నేరాలు- జాగ్రత్తలు", "సైబర్ చట్టాలు", "వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు - తీసుకోవలసిన జాగ్రత్తలు" అన్న అంశాలపై వైద్యులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ కలిసి సదస్సు నిర్వహించడం జరిగింది.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, లీగల్ ఎయిడ్ సొసైటీ సర్వీస్ అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిల్లా అజయ్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల సైబర్ క్రైమ్ పోలీసు అధికారి మారుతి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.

డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులపై వైద్యులపై రోగి బంధువులు దాడి చేసిన సందర్భాలలో చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని, వైద్యులు రోగులకు తమ వంతు సేవలు నిరంతరం అందించాలని కోరారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చల్లా అజయ్ కుమార్ మాట్లాడుతూ రోగి క్షేమం దృష్ట్యా, వైద్యపరమైన నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా, తమ శక్తి సామర్థ్యాల మేరకు వైద్యం అందించినప్పటికీ తగిన ఫలితాలు రానప్పుడు వైద్యులపై ఎటువంటి నిర్లక్ష్య ఆరోపణలు న్యాయస్థానాలలో నిలబడవని చెప్పారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యుల రక్షణ చట్టాన్ని బలోపేతం చేయాలని, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు అందినప్పుడు, సుప్రీంకోర్టు తీర్పులు, చట్టాలకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధి విధానాలు రూపొందించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పై నంద్యాల సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి మారుతి శంకర్, సైబర్ చట్టాల గురించి న్యాయవాది పరమ గీతారావు, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు-వైద్యపరమైన జాగ్రత్తలు అన్న అంశంపై న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మాలిక్ భాష మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా వైద్య విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ వసుధ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ ,కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి హిమబిందు,కోశాధికారి ప్రసాద్ ,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# సుపరిపాలన ప్రధాన లక్షణాలు

# మానవ హక్కుల పరిరక్షణ, చట్ట బద్ధమైన పాలన

**-ప్రజా సంక్షేమం కోసం అధికారులు చిత్త శుద్ధితో నిబద్ధతతో పని చేయాలి**

**-రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం**

కర్నూలు, డిసెంబర్ 23( రిపబ్లిక్ న్యూస్):-

సుపరిపాలన ప్రధాన లక్షణాలు మానవ హక్కుల పరిరక్షణ, చట్ట బద్ధమైన పాలన అని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు..

సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో గుడ్ గవర్నెన్స్ వీక్ - గ్రామాల వైపు పరిపాలన (ప్రశాసన్ గావోం కి ఓర్) కి సంబంధించిన వర్క్ షాప్ లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం ముఖ్య అతిథిగా పాల్గొని సుపరిపాలన అంశంపై ప్రసంగించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “నా దేశానికి స్వరాజ్యం వచ్చిన తర్వాత నాకు కావలసింది సుపరిపాలన అని మహాత్మా గాంధీ అన్నారని” తెలిపారు.. డిసెంబర్ 19 నుండి 24 వ తేదీ వరకు వారం రోజులపాటు సుపరిపాలన వారోత్సవాలను భారతదేశంలోని 728 కి పైగా జిల్లాలలో జరుపుకుంటున్నామన్నారు.. అటల్ బిహారీ వాజపేయి జనరంజకమైన పాలన ను సంస్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఈ వారోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు..

ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో సుపరిపాలన ఒకటి అని ఆయన తెలిపారు.. ప్రజలకు సుపరిపాలన అందించడంలో భాగంగా అధికారులు చిత్తశుద్ధితో, నిబద్ధతతో, సేవాభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.



ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పరిపాలన లో పారదర్శకతతో జవాబుదారీతనంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సమన్యాయం, సమానత్వం తో మంచి చేసినపుడే సుపరిపాలన కు సార్థకత ఉంటుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తెలిపారు..ప్రజల్లో స్వయం సమృద్ధి, సాధికారత ను ప్రోత్సహించడం కూడా సుపరిపాలన లో భాగం అని ఆయన పేర్కొన్నారు..దేశంలో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు సమాచారం అందించడం, ఈ గవర్నెన్స్ ద్వారా పౌరులకు సేవలందించడం సుపరిపాలన కోసం తీసుకున్న చర్యలుగా ఆయన అభివర్ణించారు. ఈ - గవర్నెన్స్ లో భాగంగానే పాస్పోర్ట్ సేవా కేంద్రం, ఆన్లైన్ ఇన్కమ్ ట్యాక్స్ ఫైలింగ్ రిటర్న్స్, లీగల్ రిఫార్మ్స్ అమలు చేయడం జరుగుతోందని వివరించారు..

ప్రజలు ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారం కోసం పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారులు విసుగు చెందకుండా, వారి సమస్యలను ఓపికగా వినాలని ఆయన సూచించారు. అర్జీలను కూలంకషంగా చదివి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులు ఇబ్బంది పడకుండా వారు కూర్చోవడానికి కుర్చీలు, త్రాగు నీరు, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.. మండల స్పెషల్ అధికారులు వారంలో ఒక రోజు గ్రామాలకు వెళ్లి, ఆ గ్రామానికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఆయన సూచించారు..

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ డిసెంబర్ 19 వ తేది నుండి 24 వ తేది గుడ్ గవర్నెన్స్ వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు.. డిసెంబర్ 25 వ తేది అటల్ బిహారీ వాజపేయి గారి జయంతి ని గుడ్ గవర్నెన్స్ డే కింద డిక్లేర్ చేయడం జరిగిందన్నారు..గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులను కల్పించడం జరిగిందని, అధికారులు అర్జీ దారులతో సౌమ్యంగా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జడ్పి సీఈవో నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ ఫెన్సింగ్

# క్రీడలకు ఎంపికైన నంద్యాల క్రీడాకారులు.

నంద్యాల డిసెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్) :

రాష్ట్ర స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలు ఈ నెల 21 నుండి 23 వరకు ఐ జి ఎం స్టేడియం విజయవాడ లో ఎంపిక పోటీలు జరిగాయి.ఎంపిక అయిన నంద్యాల క్రీడాకారులు:ఇందులో మన నంద్యాల జిల్లాకు చెందిన 4 క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో మెడల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.క్రీడాకారుల వివరాలు :సీనియర్ పురుషుల శాబర్ వ్యక్తిగత విభాగంలో “పోలా దత్త ముని స్వామి” గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. సీనియర్ పురుషుల ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో “ఎర్రగుంట్ల మహిజిత్” సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.. సీనియర్ పురుషుల ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో “యిడగొట్టు కాళీకేశ్వర వర ప్రసాద్” బ్రాంజ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.

సీనియర్ మహిళా యిపి వ్యక్తిగత విభాగంలో “పబ్బతి చిన్మయి శ్రేయ” సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు.

జాతీయ స్థాయి పోటీల వివరాలు:జాతీయస్థాయి పోటీలు ఈ నెల 31 డిసెంబర్ 2024 నుండి జనవరి 03, 2025 వరకు కేరళరాష్ట్రం లోని



“కన్నూరు” లో జరుగనున్నాయ్ని.అభినందన:ఎంపిక అయిన వారికి డి ఎస్ ఏ స్టేడియం నంద్యాలలో అభినందన కార్యక్రమం జరిగింది.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులను, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా చక్కటి తర్ఫీదు ఇచ్చిన నంద్యాల డి ఎస్ ఏ స్టేడియం ఫెన్సింగ్ కోచ్ లక్ష్మీనారాయణను ఈ సందర్భంగా ప్రత్యేకంగా తల్లితండ్రులు, సీనియర్ ఫెన్సింగ్ క్రీడాకారులు అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో చక్కటి ప్రతిభ కనపరచాలని తెలిపారు.

## ఘనంగా వెలుగోడు కెనరా బ్యాంకు స్వర్ణోత్సవ వేడుకలు.



**ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కెనరా బ్యాంక్ లక్ష్యం... డి ఎం సురేష్ కుమార్.**

వెలుగోడు డిసెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్

వెలుగోడు పట్టణ కెనరా బ్యాంక్ స్వర్ణోత్సవ వేడుకలను సోమవారం నాడు బ్యాంక్ ఆవరణలో బ్యాంకు మేనేజర్ సూర్యదేవా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంక్ డివిజన్ మేనేజర్ ఈ .సురేష్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా అతిథులు డిఎం సురేష్ కుమార్ బ్రాంచ్ మేనేజర్ నాయక్ రామలింగేశ్వర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి ,డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, శివశంకర్ రెడ్డి, ఖలీల్, హి దా యత్ అలీ ఖాన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వెలుగోడులో కెనరా బ్యాంక్ 1974 లో ప్రారంభించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ వేడుకల్లోకి రావడం జరిగింది అన్నారు . వెలుగోడు బ్రాంచ్ స్టార్ బ్రాంచ్ గా అభివృద్ధి చెందడం కస్టమర్ మరియు బ్యాంక్ సిబ్బంది ఘనతే అన్నారు బ్యాంకులో ఖాతాదారులు పెరిగి ఉన్నందున బ్యాంకు ఎల్లవేళలా రద్దీగా ఉంటుందని, బ్యాంకు లో పొదుపు మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని లేకపోతే కనీసం ఆర్థిక లావాదేవుల కోసం రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంకులో సంవత్సరానికి 163 కోట్ల రూపాయలు లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అందులో 126 కోట్లు రైతు రుణాలు, 60 కోట్లు మహిళలకు రుణాలు, 40 కోట్లు వ్యవసాయ రుణాలు, 25 కోట్లు బంగారం పై రుణాలు ,40 కోట్ల రూపాయల డిపాజిట్లను కలిగి ఉందన్నారు. అదేవిధంగా తమ బ్యాంకు ఏడాదికి నాలుగు కోట్ల నుండి ఐదు కోట్ల రూపాయలు లాభాల్లో ఉందన్నారు.ఇక ఖాతాదారులు , రైతుల వ్యాపారస్తుల సలహాలు సూచనలు మేరకు సేవలందిస్తున్నామన్నారు.అనంతరం డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ ఈ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులు సూచనలు సలహాలు మేరకు తమ సిబ్బంది సేవలు అందించేలా సూచనలు ఇస్తామన్నారు.వెలుగోడు బ్రాంచ్లో వెంటనే నగదు లావాదేవీలు జరుపుకొనుటకు రెండు కాంతులను ఏర్పాటు చేయాలని బ్రాంచ్ మేనేజర్ ను ఆదేశించారు. ఇక బ్యాంకును ప్రస్తుతం ఉన్న స్థలంలోనే కొనసాగేలా అంజుమన్ కమిటీ అభ్యర్థనను మరియు ఖాతాదారుల సూచనలను తమ పై అధికారులకు తెలియపరచి బ్యాంకు అంజుమన్ కమిటీ భవనంలోనే కొనసాగిలా కృషి చేస్తామన్నారు .అనంతరం శిశు మందిర్ లిటిల్ ఏంజిల్స్ విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆలరించాయి.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నూర్ అహ్మద్, ప్రవల్లిక, సుభాషిని,ఆసిఫ్ భాష,హుస్సేన్ అన్న, కే ఎం డి హుస్సేన్,ఆచారి, కాశయ్య,నాగరాజు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు.



వెలుగోడు డిసెంబర్ 23 :

వెలుగోడు పట్టణ లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను పాస్టర్ సురేష్ బాబు ప్రారంభించారు. అనంతరం పాస్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత ఆశలతో విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. సొసైటీ డైరెక్టర్ సుల్తాన్ మొహిద్దిన్, హెచ్ఎం అప్పియ ప్రశాంత, అనిల్, సలీమ్, నూరుల్ అమీన్, మాలిక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు..



# ఘనంగా వెలుగోడు కెనరా బ్యాంకు స్వర్ణోత్సవ వేడుకలు

**-ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కెనరా బ్యాంక్ లక్ష్యం...డి ఎం సురేష్ కుమార్.**

వెలుగోడు డిసెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్



వెలుగోడు పట్టణ కెనరా బ్యాంక్ స్వర్ణోత్సవ వేడుకలను సోమవారం నాడు బ్యాంక్ ఆవరణలో బ్యాంకు మేనేజర్ సూర్యదేవా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంక్ డివిజన్ మేనేజర్ ఈ .సురేష్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా అతిథులు డిఎం సురేష్ కుమార్ బ్రాంచ్ మేనేజర్ నాయక్ రామలింగేశ్వర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి ,డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, శివశంకర్ రెడ్డి, ఖలీల్, హి దా యత్ అలీ ఖాన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వెలుగోడులో కెనరా బ్యాంక్ 1974 లో ప్రారంభించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ వేడుకల్లోకి రావడం జరిగింది అన్నారు . వెలుగోడు బ్రాంచ్ స్టార్ బ్రాంచ్ గా అభివృద్ధి చెందడం కస్టమర్ మరియు బ్యాంక్ సిబ్బంది ఘనతే అన్నారు బ్యాంకులో ఖాతాదారులు పెరిగి ఉన్నందున బ్యాంకు ఎల్లవేళలా రద్దీగా ఉంటుందని, బ్యాంకు లో పొదుపు మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని లేకపోతే కనీసం ఆర్థిక లావాదేవుల కోసం రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంకులో సంవత్సరానికి 163 కోట్ల రూపాయలు లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అందులో 126 కోట్లు రైతు రుణాలు, 60 కోట్లు మహిళలకు రుణాలు, 40 కోట్లు వ్యవసాయ రుణాలు, 25 కోట్లు బంగారం పై రుణాలు ,40 కోట్ల రూపాయల డిపాజిట్లను కలిగి ఉందన్నారు. అదేవిధంగా తమ బ్యాంకు ఏడాదికి నాలుగు కోట్ల నుండి ఐదు కోట్ల రూపాయలు లాభాల్లో ఉందన్నారు.ఇక ఖాతాదారులు , రైతుల వ్యాపారస్తుల సలహాలు సూచనలు మేరకు సేవలందిస్తున్నామన్నారు.అనంతరం డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ ఈ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులు సూచనలు సలహాలు మేరకు తమ సిబ్బంది సేవలు అందించేలా సూచనలు ఇస్తామన్నారు.వెలుగోడు బ్రాంచ్లో వెంటనే నగదు లావాదేవీలు జరుపుకొనుటకు రెండు కాంతులను ఏర్పాటు చేయాలని బ్రాంచ్ మేనేజర్ ను ఆదేశించారు. ఇక బ్యాంకును ప్రస్తుతం ఉన్న స్థలంలోనే కొనసాగేలా అంజుమన్ కమిటీ అభ్యర్థనను మరియు ఖాతాదారుల సూచనలను తమ పై అధికారులకు తెలియపరచి బ్యాంకు అంజుమన్ కమిటీ భవనంలోనే కొనసాగిలా కృషి చేస్తామన్నారు .అనంతరం శిశు మందిర్ లిటిల్ ఏంజిల్స్ విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆలరించాయి.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నూర్ అహ్మద్, ప్రవల్లిక, సుభాషిని,ఆసిఫ్ భాష,హుస్సేన్ అన్న, కే ఎం డి హుస్సేన్,ఆచారి, కాశయ్య,నాగరాజు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## గ్రామంలో అసభ్య ప్రవర్తన.. వారం రోజుల జైలు శిక్ష

బండి ఆత్మకూరు, డిసెంబర్ 23,( రిపబ్లిక్ న్యూస్):-



-యువకుని రిమాండ్ కు తరలిస్తున్న పోలీసుల దృశ్యం

మండల పరిధిలోని కడమలకాల్వ గ్రామంలో ఒక వ్యక్తి మద్యం తాగి చుట్టుపక్కల వారిని అసభ్యంగా తిట్టడం పట్ల పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి మద్యం సేవించి ఇళ్ల చుట్టుపక్కల వారిని అసభ్యంగా తిట్టడమే కాకుండా గ్రామస్తులు పెంచుకుంటున్న కోళ్లను చోరి చేయడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వల్ల అతన్ని సోమవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. దీంతో రెండవ తరగతి మ్యాజిస్ట్రేట్ రాంభూపాల్ రెడ్డి రామరావుకు ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు చెప్పారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి






## పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 248 ఫిర్యాదులు
## జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా

నంద్యాల డిసెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్ ::

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను క్షుణ్ణంగా విని మానవతా దృక్పథంతో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా కలెక్టర్ లాగిన్ లో రీ ఓపెన్ అవుతున్నాయని గడువులోగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన విశ్లేషణాత్మక నివేదికలను ప్రతి అధికారి క్షుణ్ణంగా చదివి అందులోని లోపాలను సరి చేసుకొని ప్రజా సమస్యలను మరింత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు ఇచ్చిన అర్జీని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. ఇంగ్లీషులో కాకుండా తెలుగులో పూర్తిస్థాయి వివరణలను ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న 2673 ప్రజా సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకా 20 లక్షల పది దినాల లక్ష్యాన్ని అధిగమించాల్సి ఉందని ప్రతిరోజు 35 వేల పని దినాల లక్ష్యాన్ని కేటాయించుకొని ఆ మేరకు పనులు చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ పెరిగితే తప్ప సిసి రోడ్లు, పశువుల షెడ్లు మంజూరు కావని నిర్దేశించిన లక్ష్యం మేరకు లేబర్ బడ్జెట్ మొబలైజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని సమస్యలు**

1)పాణ్యం మండలం తొగర్చేడు గ్రామ నివాసి ముసలయ్య తనకున్న సర్వే నెంబర్ 80 లో 12.57 ఎకరాల పట్టా భూమి రీ సర్వేలో వక్ఫ్ భూమిగా మార్చారని దయతో పట్టా భూమిగా మార్చి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2)ఆళ్లగడ్డ వాస్తవ్యులు శ్రీనివాసరావు తాను మాజీ సైనికుడునని ఇంటి పన్ను మినహాయించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ అమలుపరచడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 248 మంది అర్జీదారులు తమ సమస్యలను పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత కాలం వ్యవధిలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# గంధర్వ పురస్కారం,



నంద్యాల, డిసెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్

ఆదివారం ప్రముఖ నంద్యాల కూచిపూడి నాట్యాచార్యులు డా.పల్లెంశెట్టి సురేష్ కు నాట్య గంధర్వ పురస్కారం అందుకున్నారు .ఆదివారం రాజమండ్రి లోని కళాప్రియ నృత్య కళాక్షేత్రం సంస్థ వ్యవస్థాపకుడు ఆచంట చంద్రశేఖర్ గారు సురేష్ గారు కలలను కాపాడటం కోసం చేస్తున్న కృషికి గాను అయన చేస్తున్న కలా సేవకు ఈ సన్మానం జరిపించారు . గతంలో కూడా కేంద్ర ప్రభుత్వాల నుంచి జూనియర్ ఫెలోషిప్ అవార్డు మరియూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది అవార్డు అందుకున్నారు .

## సైబర్ క్రైమ్ పై విస్తృత అవగాహన
# కార్యక్రమాలు నిర్వహిస్తున్న నంద్యాల పోలీసులు









నంద్యాల క్రైం, డిసెంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లా కేంద్రంలోని మధుమణి నర్సింగ్ హోమ్ కాన్ఫరెన్స్ హాల్ నందు సైబర్ క్రైమ్, చట్టం, వైద్యపరమైన నిర్లక్ష్యం జాగ్రత్తలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు నంద్యాల పట్టణంలోని వైద్యులు లాయర్లు, పోలీసుల పాల్గొనడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం నందు సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోకుండా ఉండాలని అందుకు సంబంధించిన జాగ్రత్తలను నంద్యాల టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ మారుతి శంకర్ వివరించారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం తో ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా చేసే నేరాలను సైబర్ నేరాలు అంటారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు అనగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ , ఆన్లైన్ ఫ్రాడ్ , జాబ్ ఫ్రాడ్ , డిజిటల్ అరెస్ట్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్, ఓ.టి.పి కే.వై.సీ ఫ్రాడ్స్, హనీ ట్రాప్, ఏపీకే లింక్స్ వలన మోసాలు, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్స్, క్రిప్టో కరెన్సీ ఫ్రాడ్స్, లోన్ యాప్ ఫ్రాడ్స్ మొదలగు వాటి గురించి వివరణాత్మకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచాన్ని ఇప్పుడు డిజిటల్ అరెస్ట్ అనేది తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. ఏది నిజమో ఏది అబద్ధమో తెలుసుకునే లోపే ఎంతోమంది అమాయకులను సైబర్ నేరగాళ్లు బెదిరింపులతో డబ్బులను కాజేస్తున్నారు. బాధితుల్లో భయాందోళనకు గురిచేసి ఆపై వారిని మానసికంగా, ఆర్థికంగా బెదిరింపులకు పాల్పడుతుంటారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు తాము సీబీఐ, ఆర్బీఐ, ట్రాయ్ అధికారులుగా పేర్కొంటూ మోసాలకు తెగబడతారు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోతే వెంటనే 1930 కాల్ చేసిగాని సైబర్ క్రైం వెబ్ సైట్లో గాని సహాయం పొందవచ్చునని లేదా మీ దగ్గరలోని పోలీస్ అధికారులను సంప్రదించి కానీ సహాయం పొందవచ్చునని ఎల్లవేళలా పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుందని ముఖ్యంగా బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలు, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోరాదని పోలీస్ అధికారులు తెలియజేశారు.



## మద్యం సేవించి గొడవలు పడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష



నంద్యాల క్రైం, డిసెంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):

పట్టణము హరిజన పేటకి కొమ్ము మధు అను వ్యక్తి మద్యము తాగి అసభ్యంగా ప్రవర్తించినదున పోలీసులు కేసు నమోదు చేసి గౌరవ రెండవ తరగతి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతనికి కోర్ట్ వారు రెండు రోజుల జైల్ శిక్ష విధించడం జరిగింది. సోమవారం అతన్ని నంద్యాల జైల్లో అప్పగించడమయినది. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో ఎవరయిన తాగి గొడవలు పడినా మహిళలతో, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బ్రోచర్ ఆవిష్కరణ,

నంద్యాల డిసెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్




శ్రీ సాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న 8వ జాతీయ స్థాయి మహాశివరాత్రి డ్యాన్స్ ఫెస్టివల్ బ్రోచర్ ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారిచే ఆవిష్కరించబడింది .సంస్థ వ్యవస్థాపకుడు డా.పల్లెంశెట్టి సురేష్ గారు కందుల దుర్గేష్ ని రాజమండ్రిలో కలిసి నృత్యోత్సవాలకు ఆహ్వానించి వారితో బ్రోచర్ ఆవిష్కరించారు .ఘనంగా నృత్యోత్సవాలు నిర్వహిస్తునందుకు దుర్గేష్ సురేష్ ని అభినందించారు .గతంలో కూడా శ్రీ సాయి నాట్యాంజలి అసోసియేషన్ వారు అరుణాచలం, శ్రీశైలం, తిరుమల, శ్రీకాళహస్తి , శ్రీపురం స్వర్ణ దేవాలయం ,కాణిపాకం వంటి ఎన్నో దేవస్థానాల్లో జాతియస్థయి నృత్యోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది .

# మైనార్టీల సంక్షేమానికి ఆధ్యుడు చంద్రబాబు




**గజినీ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్**
**ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఏపీ సర్వనాశనం**
**చంద్రబాబుకు మైనార్టీలందరూ అండగా నిలవాలి**
**క్రిస్మస్ తేనేటి విందులో మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

విజయవాడ డిసెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్) :
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లోని మైనార్టీల సంక్షేమానికి విప్లవాత్మక రీతిలో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసి మైనార్టీల సంక్షేమ ఆద్యుడిగా, మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి క్రైస్తవ పీఠాధిపతులు, పాస్టర్లు, ఫాదర్లు, క్రైస్తవులు తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. 2002 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ చర్చిల నిర్మాణానికి నిధులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రకటించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. అప్పట్లో హైదరాబాదులో మైనార్టీ వర్గానికి చెందిన సిక్కులకు కూడా గురుద్వారా నిర్మించిన ప్రభుత్వం టిడిపి దేనిని అన్నారు. మైనార్టీ వర్గాలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు తదితర వారందరి సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేశామని అన్నారు. విదేశీ విద్య, నైపుణ్య అభివృద్ధి పథకాలను మైనార్టీల ఆర్థిక పురోభివృద్ధికి, విద్యోన్నతికి అమలు చేసి మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా చంద్రబాబు చేసిన కృషిని మంత్రి ఫరూక్ వివరించారు.

### గజినీకంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గజినీ మహమ్మద్ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగనేనని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కడపలో హజ్ భవనానికి రూ. 24 కోట్లు ఇచ్చి నిర్మాణం పూర్తి చేస్తే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా సొంత జిల్లాలో హజ్ భవనాన్ని ఐదేళ్లుగా జగన్ పట్టించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరిందని ధ్వజమెత్తారు. ఇది గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన కు నిదర్శనమని, సిగ్గుచేటని అన్నారు. టిడిపి ప్రభుత్వం 945 చర్చిల నిర్మాణానికి రూ. 70 కోట్లు ఖర్చు చేస్తే, గత ప్రభుత్వం కేవలం 84 చర్చలకు రూ.5 కోట్లు మాత్రం ఖర్చు చేసిందని అన్నారు. మౌజాన్లకు గౌరవ వేతనం ఇచ్చిన తరహాలోనే చర్చిల పాస్టర్లకు కూడా గౌరవ వేతనం ఇవ్వడం ప్రారంభించిన ఘనత చంద్రబాబు దేనిని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో షాదీ ముబారక్, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక లాంటి పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేయడం జరిగిందని గత ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. హజ్ యాత్రకు రాయితీపై ముస్లింలను ఏ విధంగా పంపడం జరిగిందో, అదే తరహాలో క్రైస్తవులను కూడా జెరూసలేముకు పంపిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనిని, గత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందో క్రైస్తవ సోదరులు ఆలోచించాలని అన్నారు.రూ. పది లక్షల కోట్లు అప్పులోకి రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో నెట్టారని, అప్పుకు వడ్డీ, అసలు కట్టేందుకు, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారని అన్నారు. తీవ్ర సంక్షేమంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు, రాష్ట్రం బాగుపడేందుకు, ప్రజలు బాగుపడేందుకు మాలో, మీలో కూడా మార్పు రావాలని, పనిచేసే వారికి అండగా నిలబడాలని, నూతన సంవత్సరంలో నూతన వరవడితో ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం రూ 4300 కోట్లతో బడ్జెట్లో కేటాయించడం జరిగిందని అన్నారు. మైనార్టీలందరూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, ఇదే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఫరుక్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 8700 మందికి పైగా పాస్టర్లకు టిడిపి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, త్వరలో నిలిచిపోయిన గౌరవ వేతనం చెల్లింపులను పునరుద్ధరించేందుకు బడ్జెట్లో పెట్టడం జరిగిందన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో సుభిక్ష పాలన, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, ప్రభుత్వానికి, సంక్షేమ పథకాల అమలుకు క్రైస్తవులందరూ జీసస్ ను ప్రార్థించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు.

## మహానందీశ్వర దంపతులకు వైభవంగా పల్లకీ సేవ



**మహానంది, డిసెంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో కొలువైన మహానందీశ్వర దంపతులకు సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారాంఘుటై, హనుమంతశర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల పల్లకి ఉత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల భక్తులు పల్లకిని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.



## ప్రేమానురాగాలతో జీవించాలి




**మహానంది,డిసెంబరు23, (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి ఒక్కరూ ప్రేమానురాగాలతో జీవించాలని గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డి తెలిపారు. మహానంది మండల పరిధిలోని గోపవరం గ్రామం వద్ద వున్న ఎస్ టి ఆన్స్ మానసిక వికలాంగుల పాఠశాలలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ సిస్టర్ రీనా ,ఫ్యాన్సీ కల్యాణి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాన్ గులకు ఇక్కడ పనిచేస్తున్న సిస్టర్ల సేవలు మరువలేనివాని అన్నారు. బాల ఏసు జన్మదిన వృత్తాన్ తాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో ఫాదర్ మర్రెడ్డి దివ్యాన్ గులకు దుస్తులను అందజేశారు. సిస్టర్ రీనా మాట్లాడుతూ దస్తగిరి రెడ్డి ఇన్స్ట్యూట్ కు అందజేస్తున్న సేవలను కొనియాడారు. దివ్యాన్ గ విద్యార్థులు ప్రదర్శించిన బాల ఏసు జన్మదిన లాగునాటిక, నృత్య కార్యక్రమాలు సభికులను అలరించాయి.




# విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, డిసెంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.




### ఫిర్యాదులలో కొన్ని

1).మా అమ్మ నుండి మాకు సంక్రమించిన ఉమ్మడి ఆస్తి తన వద్ద ఉంచుకొని బాగపరిష్కారం చేయకుండా నీకు ఎలాంటి సంబంధం లేదని మా రెండవ తమ్ముడు రామ్మోహన్ రావు నన్ను బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన రామచంద్రరావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).నాకు 2020 సంవత్సరంలో మూడు లక్షలు 10 తులాలు బంగారు ఇచ్చి మా తల్లిదండ్రులు కొత్తపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అనే వ్యక్తితో వివాహం చేయడం జరిగింది. ఇప్పుడు ఇంకా అదనపు కట్నం తీసుకురావాలని నా భర్త వారి కుటుంబ సభ్యులు నన్ను శారీరికంగా మానసికంగా వేధిస్తూ ఇంటి నుంచి బయటికి గెంటివేసిరని ప్రస్తుతం మా తల్లిదండ్రుల వద్ద ఉండగా నా భర్తకు మరొక పెళ్లి చేస్తారని బెదిరిస్తున్నారని నాకు న్యాయం చేయండి అని గోస్పాడు మండలానికి చెందిన నాగ తులసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## హ్యాపీగా క్రిస్టమస్ వేడుకలు



**మహానంది, డిసెంబరు23, (రిపబ్లిక్ న్యూస్ )**
బీమహానంది మండల పరిధిలోని ఆర్ ఎస్ గాజులపల్లి గ్రామంలో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో నిర్వాహకురాలు జ్యోతి ఉషారాణి ఆధ్వర్యంలో చిన్నారులతో పాటు, తల్లుల సమక్షంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా కొవ్వొత్తులను వెలిగించి వేడుకలు నిర్వహించారు.చిన్నారులకు బిస్కెట్ లను అందజేశారు.